# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

సోమవారం
26, 2025


## డ్యాన్స్ మాస్టర్ సతీష్‌కు అవార్డు



**కోదాడ,మే 25 (నినాదం న్యూస్):**
కోదాడ పట్టణానికి చెందిన డ్యాన్స్ మాస్టర్ గుగ్గిల సతీష్ కుమార్ హైదరాబాదులో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డు కార్యక్రమంలో క్రైమ్ బ్రాంచ్ ఏసిపి కిరణ్ కుమార్ విశ్వకర్మ లెజెండ్ అవార్డు అధ్యక్షులు పుష్పగిరి చేతులు మీదుగా ఆదివారం యూత్ లీడర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ను పలువురు అభినందించారు.

## ఎండీ మునీర్‌కు ఘన నివాళులు



**మంచిర్యాల ప్రతినిధి, మే 25(నినాదం న్యూస్):**
సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ ఉద్యమ జర్నలిస్టు, సకల జనుల సమ్మె సింగరేణి కన్వీనర్ కామ్రేడ్ ఎండి మునీర్ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ, మృతదేహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## పోచమ్మ బోనాలలో పాల్గొన్న మనాలి రాజ్ ఠాగూర్



**గోదావరిఖని మే 25 (నినాదం న్యూస్):** పాలకుర్తి మండలం లోని కుక్కలాగుడూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక ప్రజల భాగస్వామ్యం, భక్తిశ్రద్ధలతో సాగిన ఈ పవిత్ర కార్యక్రమం గ్రామం నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ శ్రీమతి మనాలి ఠాకూర్ విచ్చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, "అమ్మవారి బోనాలు మన సంస్కృతిలో ఒక అద్భుతమైన భాగం. ఈ తరహా సంప్రదాయ కార్యక్రమాలు నూతన తరానికి మానవీయ విలువలు, భక్తిశ్రద్ధల విలువను తెలియజేస్తాయి," అని పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా స్థానిక కళాకారులు పోచమ్మ అమ్మవారి పాటలతో భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా ముదిరాజ్ సంఘం సభ్యులు ప్రత్యేకంగా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, యువత, మహిళా సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్థులు మనాలి ఠాకూర్ గారిని అభినందించి, వారు సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.



## మే 27 కందుకూరి వీరేశలింగం వర్ధంతి
### -ఆచరణతో చరిత్ర సృష్టించిన ఆద్యబ్రహ్మ మన కందుకూరి

ఈరోజు మనం ఒక మహోన్నత వ్యక్తి గురించి తెలుసుకుందాం. ఆయన పేరు వినగానే తెలుగు సమాజం తల వంచి నమస్కరిస్తుంది. ఆయనే తెలుగు పునరుజ్జీవనోద్యమ పితామహుడు, అభినవాంధ్రకు ఆద్యబ్రహ్మగా పేరొందిన కందుకూరి వీరేశలింగం పంతులుగారు. ఆరుద్ర గారే అన్నట్లు, "తాము శారీరకంగా దుర్బలులైనా జాతిని బలిష్ఠం చేసి దేశాభివృద్ధిని, భాషాభివృద్ధిని సాధించిన మనోబల భీములలో పంతులుగారు ప్రథములు. అటువంటి ఉజ్వల చారిత్రకుని ఏ బిరుదుతో వర్ణించినా అది అసమగ్రమే. అయినా నవ్యాంధ్ర నిర్మాతలనే నిర్మించినవారిగా నేను పంతులుగారిని భావిస్తున్నాను. అభినవాంధ్రకు ఆయన ఆద్య బ్రహ్మ." ఈ మాటలు వినగానే ఆయన గొప్పదనం నూరు మాటలు చెప్పినా తీరనిది అనిపిస్తుంది కదా!కందుకూరి వీరేశలింగం గారు 1848 ఏప్రిల్ 16న రాజమండ్రిలో పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు జన్మించారు. ఆయన తాతలు వలస వచ్చిన కందుకూరు అనే ఊరినే తమ ఇంటి పేరుగా చేసుకున్నారు. ఐదేళ్ల వయసులోనే బడిలో అడుగు పెట్టి, బాల రామాయణం, సుమతీ శతకం, కృష్ణ శతకం వంటివి ముందు వెనుక లేకుండా నేర్చుకున్నారు. పన్నెండేళ్ల వయసులో రాజమండ్రిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో చేరి, ఆంగ్ల సాహిత్యంతో పాటు కేశవ్ చంద్ర సేన్ రచనలను ఔపోసన పట్టారు. ఈ రచనలు ఆయనను విపరీతంగా ప్రభావితం చేశాయి. అప్పట్లో విగ్రహారాధన, పూజలపై ఆయన నమ్మకం తగ్గడమే కాక, దయ్యాలు, భూతాలు లేవని నిరూపించడానికి అర్ధరాత్రి శ్మశానానికి కూడా వెళ్ళే గుండె నిబ్బరం ఉన్న వ్యక్తి ఆయన. 1869లో కోరంగి గ్రామంలో ఉపాధ్యాయునిగా తన వృత్తిని ప్రారంభించారు. పిల్లలకు పాఠాలతో పాటు, సంఘ సంస్కరణ భావాలను కూడా నూరిపోశారు. అక్కడ రెండేళ్లు పనిచేసి ఆపై రాజమండ్రి సమీపంలోని ధవళేశ్వరానికి ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా మారారు.

# ధ్రువీకరణ పత్రాల కోసం నిరీక్షణ..!!

- జనన మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు పడరాని పాట్లు




**కోదాడ,మే 25 (నినాదం న్యూస్):**
జనన మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. సంబంధిత కార్యాలయ చుట్టూ తిరుగుతూ బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాలపై అవగాహన లేమితో ప్రజలు రిజిస్టర్లలో నమోదు చేయించకపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొంటుంది. ధ్రువీకరణ పత్రాలు అవసరమైనప్పుడు మాత్రం బాధలు తప్పడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యులు అవగాహన లేమితో జనన మరణ రిజిస్టర్లలో పుట్టినప్పుడు మరణించినప్పుడు నమోదు చేయడం లేదు. ఆయా గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీల ద్వారా జనన రిజిస్టర్లలో నమోదు చేయాలి. అలాగే గ్రామంలో ఎవరైనా మరణిస్తే గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా పంచాయతీ కార్యదర్శి వివరాలు తెప్పించుకొని రిజిస్టర్ లో ఏ తేదీన మరణించారో నమోదు చేసుకుంటే ఇలాంటి ఇబ్బందులు ఉండవు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు పిల్లలు పుట్టినప్పుడు ఏ తేదీన పుట్టారు, ఇంటి వద్ద పుట్టారా? లేక ఆసుపత్రిలో పుట్టారా? అనే వివరాలను జనన రిజిస్టర్లు నమోదు చేయించాలి. అలాగే ఎవరైనా మరణిస్తే వారి వివరాలను మరణ రిజిస్టర్లునమోదు చేయించాలి. అయితే ప్రజలకు పుట్టిన వివరాలను మరణించిన వివరాలను గ్రామపంచాయతీలో ఉన్న జననం మరణ రిజిస్టర్లలో నమోదు చేయించకపోవడంతో అవసరమైనప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు పుట్టిన తేదీ సర్టిఫికెట్ కోసం కొన్ని సందర్భాల్లో గ్రామ పంచాయతీ ద్వారా తీసుకోలేని పరిస్థితి ఉంది. అలాంటప్పుడు మీ సేవ ద్వారా ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల ధ్రువీకరణతో పుట్టిన తేదీ కోసం రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసు కోవాల్సి వస్తుంది. అలాగే ఆస్తుల మార్పిడి కోసం తండ్రి మరణిస్తే అతని లీగలేర్ (ఫ్యామిలీ మెంబర్స్) సర్టిఫికెట్ కోసం సంబంధిత వ్యక్తి యొక్క మరణ ధ్రువీకరణ పత్రం అవసరం అవుతుంది. అలాంటి సందర్భంలో మీ సేవ ద్వారా ఇద్దరు ప్రభుత్వం ఉద్యోగుల ధ్రువీకరణ తో ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగుల సంతకాల కోసం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగు లు తెలిసినవారు స్థానికంగా ఉండి సంతకాలు చేసేందుకు సందేహించడం లేదు. కానీ చాలామంది ప్రభుత్వ ఉద్యోగులు తమకు ఎందుకులే అంటూ సంతకం చేయలేక దాటవేస్తూ ఉండడంతో సంతకం కోసం తిరగరానిచోట తిరుగుతున్నారు. పుట్టిన తేదీ మరణించిన తేదీల సర్టిఫికెట్ల కోసం, మీసేవ దరఖాస్తు చేసుకునేందుకు కొంత రుసుము సైతం చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాలలో అత్యవసరమైనప్పుడు ప్రజలు నిస్సహాయ స్థితిలో దళారుల ద్వారా అధికారులను ఆశ్రయించి ఎంతో కొంత ముట్టజెప్పి ధ్రువీకరణ పత్రం తీసుకోవాల్సి వస్తుంది. ఇలాంటి పరిస్థితి నీ అధిగమించాలంటే ఆయా గ్రామాలలో అంగన్వాడీ టీచర్ల ద్వారా గ్రామపంచాయతీ సిబ్బంది పిల్లల పుట్టిన వివరాలను ఎప్పటికప్పుడు తెప్పించుకొని రిజిస్టర్లో నమోదు చేయించుకోవాలి. అలాగే గ్రామంలో ఎవరైనా మరణిస్తే గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా వివరాలు తెప్పించుకొని ఏ తేదీన మరణించాడో ఆ వివరాలను జననం మనల్ని రిజిస్టర్లో నమోదు చేయిస్తే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ విషయంపై ఫోకస్ చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## ప్రమాదాలు జరిగితేనే పట్టించుకుంటారా?

- పొంచి ఉన్న ప్రమాదం రోడ్డు పక్కనే బావులు
- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు
- సూచికలు ఏర్పాటు చేయడంలో ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం

**సుల్తానాబాద్, మే 25(నినాదం న్యూస్):**
వాహనదారులకు ప్రమాదాలు జరిగితే గాని పట్టిం చుకోరా అని,ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు పై ని త్యం వందలాది ద్విచక్ర వాహనాలు సుద్దాల నుం డి సుల్తానాబాద్ కు కూరగాయల, పాలవ్యాపారు లు, విద్యార్థులు, ప్రజలు ప్రయాణిస్తుంటారు. కా ల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్ రోడ్డుకు రైల్వే గేట్ ఉన్నందున ప్రజలు ఇదే రోడ్డుపై రాకపోకలు సాగి స్తుంటారు. ఈ రోడ్డు పక్కనే ప్రమాదకరపు బావు లు కనిపిస్తాయి. ఇలాంటి ప్రమాదకరపు బావుల వద్ద సమీపంలో గోడలు,సూచికలు,హెచ్చరిక బో ర్డులులేకపోవడంతో అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. సుల్తానాబాద్ నుండి రేగడి మద్దికుం ట (వయా సుద్దాల) వరకు 321.21 లక్షల రూపా యల వ్యయంతో 5.23 కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణం యేడాది క్రితం పూర్తి అయ్యింది. కోట్ల రూపాయలతో తారు రోడ్డు నిర్మించారు గాని, పక్క నే ఉన్న ప్రమాదపు బావులను గుర్తించి రక్షణ గోడ లు నిర్మించలేదు. ప్రమాదమైన మూల మలుపు సూచికలు ఏర్పాటు చేయలేదు. దీంతో ద్విచక్ర వాహన దారులు ఏ సమయంలో ఏం ప్రమాదం జ రుగుతుందని తీవ్ర భయాందోళన చెందుతున్నా రు. గత ఏడాది విజయదశమి పండగ రోజు రాత్రి హెచ్చరిక బోర్డు లేక నాలుగు చక్రాల వాహనం పొ లం లోకి దూసుకెళ్లింది. ప్రాణానష్టం ఏమి జరగ లేదు. ఇలా ప్రమాదాలు జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్య ధోరణి వ్యవహారిస్తున్నార ని పలువురు విమర్శిస్తున్నారు.

హెచ్చరిక బోర్డులు,రక్షణ గోడలు నిర్మాణం చేపట్టాలి...
సంకనపల్లి లక్ష్మణ్.. మాజీ ఎంపీటీసీ సుద్దాల.



సుద్దాల నుండి సుల్తానాబాద్ వరకు దూర భారం తగ్గుతుందని రాత్రింబగళ్ళు నిత్యంవందలాది ద్వి చక్ర వాహన దారులు ఈ రోడ్డుపై రాకపోకలు సాగి స్తున్నారని అన్నారు. రోడ్డు ను ఆనుకొని బావులు, చుట్టూ పొదలు ఉండడంతోఎప్పుడు ఏ ప్రమా దం జరుగుతుందో అని, భయ భ్రాంతులకుగురైతున్నా మని అన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఎలాంటి ప్ర మాదాలు జరగకుండా బావుల వద్ద రక్షణ గోడలు, ప్రమాద సూచికల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చే యాలని కోరారు.

## ఉపాధి, ఆదాయం వచ్చే పరిశ్రమలు రాష్ట్రం దాటకుండా చూడండి
### -ప్రతి శనివారం ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ సమావేశం నిర్వహిస్తాం
### -హుండయ్ రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్ కు సబ్ కమిటీ ఆమోదం



**హైదరాబాద్ :** ఇండస్ట్రియల్, ఇన్వెస్ట్మెంట్స్ ప్రమోషన్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి, రాష్ట్ర ఖజానాకు ఆదాయం సమకూర్చే పరిశ్రమలు రాష్ట్రం దాటకుండా అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ప్రజా భవన్లో డిప్యూటీ సీఎం అధ్యక్షతన ఇండస్ట్రియల్ ప్రమోషన్ సబ్ కమిటీ సమావేశం జరగా కమిటీ సభ్యులైన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఇండస్ట్రియల్ ప్రమోషన్, ఇప్పటికే చేసుకున్న ఎంవోయుల అమలులో ప్రగతి, కొత్త యూనిట్ల స్థాపనకు సంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఒక పరిశ్రమ స్థాపిస్తే అందుకు అనుబంధంగా పెద్ద సంఖ్యలో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉన్న ప్రతిపాదనలపై దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన ఆచరణలోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇకనుంచి ప్రతి శనివారం ఇండస్ట్రియల్, ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ సమావేశాన్ని నిర్వహిద్దామని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. ఒక పరిశ్రమ ఏర్పాటుతో అనేక అనుబంధ పరిశ్రమలు రావడం తద్వారా రాష్ట్ర యువతకు వేళల్లో ఉద్యోగాలు, రాష్ట్ర ఖజానాకు పెద్ద సంఖ్యలో ఆదాయం సమకూరే వ్యూహాత్మక ప్రాధాన్యతను అధికారులు దృష్టిలో పెట్టుకొని ఆ రకమైన ప్రతిపాదనలపై కసరత్తు చేయాలని అధికారులకు సబ్ కమిటీ సూచించింది. జహీరాబాద్ నిమ్జ్ ప్రాంతంలో హుండాయ్ గ్లోబల్ ఇన్నోవేషన్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ స్థాపనకు సబ్ కమిటీ ఆమోదం తెలిపింది. 675 ఎకరాల్లో 8528 కోట్ల పెట్టుబడితో ఈ కంపెనీ రాష్ట్రానికి రావడం గొప్ప విజయం గా సబ్ కమిటీ అభిప్రాయపడింది. ఈ రీసర్చ్ సెంటర్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుతో కొత్తగా 4276 మంది రాష్ట్ర యువతకు ఉపాధి లభిస్తుందని కంపెనీ ప్రతినిధులు సమావేశంలో వివరించారు. రీసెర్చ్ సెంటర్ లో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్, పైలట్ లైన్, ప్రోటో టైపింగ్ ప్రధాన వ్యవస్థలు ఉంటాయని కంపెనీ ప్రతినిధులు సబ్ కమిటీకి వివరించారు. ప్రస్తుతం ప్రారంభించబోతున్న పరిశ్రమలు రాబోయే కొద్ది సంవత్సరాల్లో పెద్ద సంఖ్యలో ఉపాధి, ఆదాయాన్ని రాష్ట్రానికి సమకూరుస్తాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సమావేశంలో ఇండస్ట్రీస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్, సీఈఓ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ మల్సూర్, కమర్షియల్ ట్యాక్స్ కమిషనర్ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ, ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మదునమ్మ ఆత్మకు శాంతి చేకూరాలి





- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
- టిపిసిసి సెక్రటరీ పెద్దెల్లి మాతృమూర్తి వర్ధంతి సభ

**గోదావరిఖని,మే 25(నినాదం న్యూస్):**
టిపిసిసి సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్ మాతృమూర్తి మదునమ్మ ఆత్మకు శాంతిచేకూరాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఆదివారం ఆమె తొలి వర్ధంతి సందర్భంగా స్థానిక స్టేడియం హాలులో ఏర్పాటు చేసారు.కాగా కార్యక్రమానికి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నేత జనక్ ప్రసాద్, సింగరేణి ఆర్జీవన్ జియం లలిత్ కుమార్ తదితర పుర ప్రముఖులు హాజరై నివాళులర్పించారు. అనంతరం ప్రకాశ్ కుటుంబానికి ప్రగాడ సానుబూతి తెలియజేసారు. వీరిలో మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్ మహంకాళి స్వామి, దీటి బాలరాజు ముస్తఫా గట్ల రమేష్ అడ్వకేట్స్ అమరేందర్ రావు తోట సతీష్ వరలక్ష్మి పద్మజ చంద్రశేఖర్ గొర్రె రమేష్ డాక్టర్స్ మోహన్ రావు అనిల్ కుమార్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## అనాథలు, నిరాశ్రయులకోసం 277వ అన్నదానం









రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో వాహనంలో వాహనంలో సంచరిస్తూ ఆకలితో ఉన్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల వారిని గుర్తించి 277వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాము. ఈ అన్నదాన కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని.ఓ, సేవాసభ్యులు రాజేంద్ర పాల్గొన్నారు.